నమస్తే తెలంగాణ

జోగులాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, శనివారం 23 నవంబర్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

తుంగభద్ర డ్యాం మరమ్మతులకు పచ్చ జెండా

- టీబీ బోర్డు సమావేశంలో అధికారుల కీలక నిర్ణయం

కర్ణాటకలో సమావేశంలో పాల్గొన్న జలమండలి అధికారులు

అయిజ, నవంబర్ 22 : కర్ణాటకలోని తుంగభద్ర జలా శయం మరమ్మతులకు టీబీ బోర్డు పచ్చ జెండా ఊపింది. శుక్ర వారం కర్ణాటకలోని హోస్పేట్‌లోని తుంగ భద్ర మండలి కార్యాల యంలో వైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన బోర్డు సమా వేశం జరిగి ంది. సమావేశంలో డ్యాంకు చేపట్టా ల్సిన మరమ్మతులపై ప్రధానంగా చర్చించారు. 73 ఏండ్లపాటు కర్ణాటక, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సేవల ందించి పాత బడిన క్రస్ట్‌గేట్లను మార్చి మరో 40 ఏండ్లు టీబీ డ్యాం భద్రంగా ఉండటానికి చర్యలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. కర్ణాటక, ఏపీ, తెలంగాణ జలమండలి అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా హాజరయ్యారు. టీబీ డ్యాం 19వ గేటు కొట్టుకు పోయిన తర్వాత విచారణకు వచ్చిన నిపుణులు గేట్లను మార్చాల్సిందేనని నివేదిక సమర్పించారని, జలాశయ నిపుణుడు కన్నయ్య నాయుడు గేట్లను మార్చాలని స్పష్టం చేశారని, అందుకనుగుణంగా వచ్చే నెలలో డ్యాం సెఫ్టీ బృందం పర్యటించి తుది నిర్ణయం తీసుకుంటుందని చైర్మన్ తెలిపారు. నిపుణుల నివేదికను మూడు రాష్ట్రాల జల మండలి అధికారులు సూత్రాప్రాయంగా అంగీకారం తెలిపారని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. డ్యాం సేఫ్టీ బృందం సూచనల మేరకు జనవరి నాటికి మరమ్మతులు చేపట్టేందుకు టెండర్లను పూర్తి చేసి వేసవిలో మరమ్మతులు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించిందని పేర్కొన్నారు. సమావేశంలో బోర్డు కార్యదర్శి ఓఆర్‌కే రెడ్డి, కర్ణాటక ఈఎన్‌సీ కృష్ణమూర్తి కులకర్ణి, వర్ప్‌వల్‌గా తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, ఇంటర్ స్టేట్ సీఈ మోహన్‌కుమార్, ఎస్ఈ విజయ్ కుమార్, గద్వాల ఎస్ఈ రహీముద్దీన్ పాల్గొన్నారు.

దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

వినతులు, అర్జీలు స్వీకరిస్తున్న కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు

- బీసీ కమిషన్‌కు 135 విజ్ఞాపనలు, అర్జీలు, వినతులు
- బీసీ హక్కుల పరిరక్షణకే బహిరంగ విచారణలు
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 22 : రాష్ట్రంలో బీసీల హక్కుల పరిరక్షణ కోసమే బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తోందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించా ల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం శుక్రవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. వివిధ కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థల నుంచి విజ్ఞాపనలను కమిషన్ స్వీకరించింది. బీసీల స్థితిగతులపై వారికి కల్పించా ల్సిన అవకాశాలపై బహిరంగ విచారణ నిర్వహించిన అనం తరం బీసీ కమిషన్ చైర్మన్ మీడియాతో మాట్లా డారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించా లని, క్రిమిలేయర్ తొలగించాలని బీసీ సంఘాలు విజ్ఞప్తి చేశాయని, అన్ని వినతులను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. బీసీ హక్కుల పరిక్షణ కోసం కమిషన్ పనిచేస్తుందన్నారు. బీసీలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని సమాజంలో ఏ కులం వారు ఎంత మంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు మార్గం ఏర్పడుతుం దన్నారు. ఇప్పటి వరకు 8 విచారణలు పూర్తి చేయగా ఇది 9వ విచారణ అని తెలిపారు. ఈ నెల 26 వరకు బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని కమిషన్ చైర్మన్ వివరించారు.

135 వినతులు..

సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి జనాభాప రంగా రిజర్వేషన్లు కల్పించాలి. క్రిమిలేయర్ తొలగిం చాలి.. పదోన్నతుల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల ప్రతినిధులు కోరారు. జాండ్ర కులం వారు చేనేత వృత్తి చేస్తారని, మేదర సంఘం పేరుతో గుర్తించా లని, బీసీ-ఈ గ్రూప్‌లో సయ్యద్, పఠాన్ వారిని కలపా లని, బీసీ-బీలో ఉన్న దూదేకుల వారిని మైనార్టీ గ్రూప్‌లో చేర్చాలని కోరారు. ప్రభుత్వ కాంట్రాక్ట్‌లలో 15 శాతం కేటాయించాలని, బీసీలపై అత్యాచారాలు, అన్యాయాలకు బీసీ అత్యాచారాలకు నిరోధక పరిరక్షణ చట్టం తేవాల న్నారు. మైనార్టీ ఫకీర్ సాబ్‌లను ఎంబీసీలో చేర్చాలని, బీసీ కులాలు గ్రూప్ మార్పు చేయాలని, మేదరులు, ఉప్ప రులు, వడ్డెరులను బీసీ నుంచి ఎస్టీలోకి చేర్చాలని ముది రాజుల నుంచి బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని కోరారు. కాగా కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు బీసీ కమిషన్ సభ్యులు జయప్రకాశ్, టి.సురేందర్ రంగు బాల లక్ష్మికి కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలి కారు. కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్, నాగ ర్‌కర్నూల్ కలెక్టర బదావత్ సంతోష్, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహ న్‌రావు, లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమశాఖ అధికారులు ఇందిర, ఖాజా నజీమ్‌అలీ, సుబ్బారెడ్డి, రమేశ్‌బాబు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

శునకాల పరుగో.. పరుగు..

పోటీలో పరుగులు పెడుతున్న శునకం

గట్టు, నవంబర్ 22 : జోగుళాంబ గద్వాల జిల్లాలో శునకాలకు పరుగు పందెం నిర్వహించారు. గట్టులోని అంబాభవాని జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహిం చిన పోటీల్లో శునకాలు పోటాపోటీగా పరుగులు పెట్టాయి. ప్రథమ బహుమతి కుచినెర్ల రాముడు శునకా నికి, ద్వితీయ బహుమతి బలిగేర మల్లయ్య శునకానికి, తృతీయ బహుమతి కుడ్లూరు గౌరేషం శునకానికి, చతుర్థ బహుమతి రాజాపురం మల్లయ్య శునకానికి దక్కాయి. వీటి యజమానులకు వరుసగా రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలను నిర్వాహకులు అందజేశారు.

రూ.200 ఇవ్వలేదని దాడి

- ఒకరి పరిస్థితి విషమం.. దవాఖానకు తరలింపు

గాయపడిన ఆడేపు కురుమయ్య

లింగాల, నవంబర్ 22 : అప్పుగా తీసుకున్న పైసలు తిరిగి ఇవ్వలేదని వ్యక్తిపై దాడి చేసిన సంఘటన నాగర్‌క ర్నూల్ జిల్లా లో చోటు చేసుకున్నది. బాధి తుడు, స్థానికుల కథనం మేరకు.. లింగాల మండలం అవుసలికుంట గ్రామానికి చెందిన ఆడేపు కురుమయ్య కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. వ్యక్తిగత అవ సరాల నిమి త్తం కొద్ది రోజుల కిందట అదే గ్రామానికి చెందిన గుం డూరు శ్రీను వద్ద రూ.200 అప్పు చేశాడు. తర్వాత తీసుకున్న డబ్బులను తిరిగి ఇచ్చేయగా మద్యం మత్తులో మరిచిపోయి తనకు డబ్బులు ఇవ్వలేదని, తరచూ కురుమయ్యతో శ్రీను గొడవపడేవాడు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామంలో తారసపడిన ఇద్దరూ మళ్లా వాదులాడుకు న్నారు. గ్రామస్తులు ఇరువురికి నచ్చజెప్పి పంపించేశారు. కొద్దిసేపటి తర్వాత శ్రీను, అతడి తమ్ముడు గుండూరు కురుమ య్యతో కలిసి కురుమయ్య ఇంటికి కర్ర లతో వెళ్లి విచక్షణారహితంగా చితకబా దారు. కురుమయ్య స్పృహ కోల్పోగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే లింగా ల దవాఖానకు తరలించారు. పరి స్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా దవాఖానకు తరలిం చారు. సమాచారం తెలుసుకొన్న పోలీ సులు గ్రా మానికి వెళ్లి వివరాలను ఆరా తీస్తున్నారు.

మాజీ సర్పంచ్ బలి

సీఎం బ్రదర్స్ ఆగడాలకు..

- పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సాయిరెడ్డి
- ఇంటి ముందు దౌర్జన్యంగా గోడకట్టడంతో మనస్తాపం
- వంగూరు పోలీసులు.. కాంగ్రెస్ కార్యకర్తల దౌర్జన్యం..
- జేసీబీకి అడ్డంపడినా బలవంతంగా లాగి పడేసిన వైనం
- సూసైడ్ నోట్ రాశాడని తెలుసుకొని ఇంటికి వచ్చిన పోలీసులు
- వాళ్లను ఎదిరించి బతకలేం.. వదిలేయండంటూ వేడుకోలు..
- ఆత్మహత్యకు రేవంత్ కుటుంబం బాధ్యత వహించాలి : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

సాయిరెడ్డి పార్థివ దేహం వద్ద రోధిస్తున్న బంధువు

మహబూబ్‌నగర్ నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి (85) శుక్రవారం సాయంత్రం కల్వకుర్తిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ఐదు గంటల సమయంలో గమనించిన కొందరు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వ దవాఖానకి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఉదయం 7గంటల ప్రాంతంలో ఇంట్లోనే పురుగుల మందు తాగుతూ ఉండగా కుటుంబ సభ్యులు గమనించి అడ్డుకున్నారు. అతని జేబులో ఉన్న సూసైడ్ నోట్‌ను చూసారు. ఈ విషయం గ్రామంలో దావనంలా వ్యాపించింది. విషయం తెలుసుకున్న వంగూరు పోలీసులు హుటా హుటినా ఇంటికి చేరుకొని బలవంతంగా కుటుంబ సభ్యుల నుంచి సూసైడ్‌నోట్‌ను తీసుకెళ్లి మాయం చేశారు. కొంతమంది ఫోన్లో సూసైడ్ నోట్‌ను ఫొటో తీసుకోవడంతో సోషల్ మీడియాలో ఇది చక్కర్లు కొడుతోంది. తన మరణానికి కారణం సీఎం ఏనుముల రేవంత్‌రెడ్డి బ్రదర్స్ కారణమంటూ పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడటం సంచలనం సృష్టిస్తోంది. ఇదే గ్రామంలో 6 నెలల కిందట గురువారెడ్డి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పట్లో సీఎం కుటుంబ సభ్యులపై ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడడంతో కొండారెడ్డిపల్లిలో అసలు ఏం జరుగుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన సాయిరెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామానికి రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. గ్రామ అభివృద్ధికి కూడా ఎంతో కృషి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న టైంలో ఆ పార్టీకి చెందిన ఓ మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడడం.. సాక్షాత్తు సీఎం కుటుంబంపై ఆరోపణలు చేస్తూ మరణవాంగ్మూలం ఇవ్వడం తీవ్ర సంచలనానికి దారితీసింది.

ప్రహరీని అడ్డుకున్నందుకే..

కొండారెడ్డిపల్లిలో తన ఇంటికి అడ్డంగా పశువైద్య శాల ప్రహరీ కడుతుండడంతో సాయి రెడ్డి అడ్డుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకున్నారు. అక్కడే ఉన్న పంచాయతీ సిబ్బంది, వంగూరు పోలీసులతో అక్కడికి చేరుకున్నారు. బలవంతంగా బెదిరించి ఆయన్ను ఇంటికి పంపించారు. రెండుసార్లు గ్రామానికి సర్పంచ్‌గా ఉండి ఇంటికి గోడ అడ్డం కడుతున్న ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నానంటూ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దౌర్జన్యంగా జేసీబీ తీసుకొచ్చి పునాదులు తవ్వారు. ప్రహరీని కండ్ల ముందే కడుతుండడంతో తీవ్ర మనోవేదనకు గుర య్యారు. శుక్రవారం ఉదయం 7గంటలకు లేచి తలుపులు మూసుకొని పురుగుల మందు తాగుతుండగా కుటుంబ సభ్యులు గమనించి తలుపులు బద్దలు కొట్టి అడ్డుకున్నారు. కుటుంబ సభ్యులంతా సముదాయించారు. అనంతరం కల్వకుర్తికి వెళ్లి వస్తా నంటూ ఇంటి నుంచి వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పెస్టిసైడ్ షాపులో పురుగుల మందు కావాలని అడుగగా అనుమానం వచ్చిన వ్యాపారి ఇవ్వలేదు. ఓ మెడికల్ షాప్‌కు వెళ్లి నిద్రమాత్రలు కావాలని అడిగారు. చివరకు ఓ దుకాణంలో పురుగుల మందు డబ్బా తీసుకొని బస్టాండ్ సమీపంలోని రఘుపతిపేట రహదారిలోని కల్లు కాంపౌండ్ పక్కన ఖాళీ ప్రదేశంలో కూర్చున్నాడు. అక్కడే బండరాయిపై కూర్చొని పురుగుల మందు తాగి కుప్పకూలారు. అటుగా వెళ్తున్న కొందరు కింద పడి ఉండటానికి గమనించి ఎవరని ఆరా తీయగా కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అని చెప్పడంతో

సాయిరెడ్డి ఇంటి ముందు కట్టిన పశువైద్య కేంద్రం

కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హుటాహుటిన సాయిరెడ్డిని ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

సూసైడ్ నోట్ మాయం చేసిన పోలీసులు

కొండారెడ్డిపల్లిలో గురువారం మాజీ సర్పంచ్‌కు ప్రైవేట్ సైన్యానికి ఘర్షణ జరిగింది. గోడ కట్ట వద్దని ఎంత అడ్డుకున్నా దౌర్జన్యంగా కట్టడంతో తీవ్ర ఆవేదనకు గురై ఇంటికి వెళ్లి సూసైడ్ నోట్ రాశారు. మరణ వాంగ్మూలమంటూ మొదలుపెట్టి.. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి బ్రదర్స్ తనపై కక్ష కట్టారని.. ఆ నోట్లో రాశారు. గోడ కట్టవద్దని చెబుతున్నప్పటికీ కడుతుండడంతో ఇక బతికి ఏం లాభం అని చనిపోతున్నానని నేను దేవుని పార్టీ.. ఆ దేవుండ్లకు నా చావు అంకితం.. అంటూ ముగించారు. కాగా శుక్రవారం ఉదయమే మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం గ్రామంలో పాకింది. అలాగే సూసైడ్‌నోట్ రాసి పెట్టుకున్నాడని చెప్పడంతో కలకలం రేగింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిమిషాల్లోనే వంగూరు పోలీసులు హుటాహుటిన ఇంటికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల నుంచి బలవంతంగా మాజీ సర్పంచ్ రాసుకున్న సూసైడ్ నోటును తీసుకెళ్లిపోయారు. ఇక వివాదం సద్దుమణిగింది అనుకున్న టైంలో కల్వకుర్తికి చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే అప్పటికే కొంతమంది ఈ సూసైడ్ నోట్ సెల్ ఫోన్‌లో ఫొటో తీసుకోవడంతో సోషల్ మీడియాలో ఇది వైరల్‌గా మారింది.

సీఎం సొంతూరులో ఇద్దరి ఆత్మహత్య..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. సొంత గ్రామానికి చెందిన వ్యక్తి సీఎం కావడంతో తమ బతుకులు మారుతాయి అని ఊహించినా తలకిందులైంది. ఆరు నెలల కిందట ఇదే రకంగా అప్పుల విషయంలో గురువారెడ్డి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీన్ని కూడా పోలీసులు బయటికి రాకుండా కప్పిపుచ్చారు. అప్పట్లో సీఎం కుటుంబ సభ్యులపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు ఏకంగా మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడడం.. తనపై సీఎం బ్రదర్స్ కక్ష కట్టారంటూ మరణవాంగ్మూలం రాయడం సంచలనం కలిగిస్తున్నది. కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు బాధ్యత వహించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

బెదిరించి కొట్టి.. చావు దాక తీసుకొచ్చారు..

నిన్నటి సంధి మా ఇంటికి పోకుండా గోడ అడ్డం పెట్టనికే ఇబ్బంది పెడుతుంటే.. చాలా కలత చెందాడు. ఊర్లో గ్రామపంచాయతీ వాళ్లు వంగూరు పోలీసులను తీసుకొచ్చి ఆయనను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా కొట్టారు.. సచ్చే వరకు తీసుకొచ్చారు. ఇందులో కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారు.. సూసైడ్ నోట్లో ఎవరెవరి పేర్లు ఉన్నాయో ఏమో.. మమ్మల్ని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు..

- మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కొడుకు, కొండారెడ్డిపల్లి, వంగూరు మండలం

ఎమ్మెల్యే కోసం విద్యార్థులకు పస్తులు

- మధ్యాహ్న భోజనం సమయమైనా వదలని పాఠశాల సిబ్బంది
- అదనపు కలెక్టర్ సమక్షంలో 45 నిమిషాలు ఆలస్యంగా మీల్స్
- ఆకలితో కడుపులు మాడి తల్లడిల్లిన స్టూడెంట్స్

మాగనూరులో 45 నిమిషాలు ఆలస్యంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం

మక్తల్, నవంబర్ 22 : గత రెండు రోజుల నుంచి మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పుడ్ పాయిజన్‌కు గురై దవాఖాన పాలైన ఘటన అందరికీ విధితమే. గురువారం కూడా జిల్లా అధికారుల ముందే అన్నంలో పురుగులు రావడంతో విద్యార్థులు అన్నం తినకుండా పారబోయడంతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బియ్యం తెప్పించి వండించి వడ్డించడంపై కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడమే కాకుండా అధికారులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పౌరసరఫలశాఖ అధికారి దేవ రాజు, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి ఉమాపతి, జిల్లా పుడ్ సెక్యూరిటీ ఆఫీసర్ నీలిమ, మాగనూర్ ఇన్‌చార్జి తాసీల్దార్ సురేశ్ పరిశీలనలో మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భో జనాన్ని తయారు చేస్తున్న సందర్భంగా కాం గ్రెస్ నాయకుల హడావిడి చేశారు. విద్యార్థులకు పాఠశాల సమయం ప్రకారంగా 12:30 కు మధ్యాహ్న భోజనం పెట్టాల్సి ఉండగా, కాంగ్రెస్ నాయకుల హడావుడిగా తమ నాయకుడి మెప్పు కోసం ఎమ్మెల్యే దగ్గర్లో వస్తున్నాడు కొద్దిసేపు ఆగాలని విద్యార్థులను ఒంటిగంట వరకు తరగతి గదుల్లోనే కూర్చోబెట్టారు. దీంతో విద్యార్థులు ఆకలితో అలమటించారు. అదనపు కలెక్టర్ పాఠశాలలో ఉన్నప్పటికీ విద్యార్థులకు సమయానికి భోజనం పెట్టారా లేదా అని పరిశీలించకుండా మక్తల్ ఎమ్మెల్యే వచ్చిన తర్వాత ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అసలే రెండు రోజుల నుంచి పాఠశాలలో మధ్యాహ్న భోజ నం విషయంలో గందరగోళానికి గురైన విద్యార్థులకు సమయానికి అన్నం పెట్టాల్సింది పో యి నాయకుడి మెప్పుకోసం విద్యార్థులను అ ర్ధాకలితో క్లాస్ రూంలోనే కూర్చోబెట్టడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాగనూరులో భోజనం చేస్తూ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

కుదిపేసిన

కలుషితాహారం

- రంగంలోకి అధికారులు
- అదనపు కలెక్టర్ విచారణ
- అధికారులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా సమాలోచన
- వంటలు వండించి వడ్డింపు

ఊట్కూర్, నవంబర్ 22 : జిల్లాలోని మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం వికటించి 15 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై మూడు రోజులుగా మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై స్పందించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇప్పటికే పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు జిల్లా విద్యాధికారిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇదేక్రమంలో కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ బాధ్యులపై విచారణకు ఆదేశించారు. సస్పెన్షన్‌కు గురైన హెచ్ఎం స్థానంలో మరో ఉపాధ్యాయిని కళావతికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. జరిగిన ఘటనపై అదనపు కలెక్టర్ బెన్‌షాలం శుక్రవారం ఉదయం 10గంటలకు పాఠశాలకు చేరుకుని మధ్యాహ్నం 12:30 వరకు పూర్తి స్థాయిలో విచారణ జరిపారు. ఓ గదిలో కూర్చుని పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం అమలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అదనపు కలెక్టర్ రాకతో పాఠశాల ప్రాంగణంలోని చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించారు.

పురుగుల బియ్యం తరలింపు

మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేందుకు కొద్ది నెలలుగా పురుగులు పట్టిన బియ్యం బస్తాలను వాడుతున్నారు. గురువారం పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ పురుగులు పట్టిన బియ్యం బస్తాలను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఆర్డీవో రాంచందర్‌ను విద్యార్థులకు దగ్గరుండి వంట వండించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించగా అధికారి పాత స్టాక్‌తోనే బియ్యం వండించినట్లు తెలిసింది. పుడ్ ఇన్‌స్పెక్టర్ నీలిమ బియ్యం పనికిరావని చెప్పినా సదరు అధికారి వినిపించుకోకుండా రెండు సార్లు కడితే పురుగులు పోతాయని కొత్తగా నియమించిన వంట మనుషులను పురమాయించడంతో విద్యార్థులకు తిరిగి పురుగుల అన్నం వండి వడ్డించారు. విద్యార్థులకు వడ్డించిన అన్నంలో పరుగులు రావడం చూసి సదరు అధికారికి ఫిర్యాదు చేయగా సహనం కోల్పోయి విద్యార్థులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్నం పారబోసి అధికారుల తీరుకు నిరసనగా అదేరోజు సాయంత్రం రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. పాఠశాలకు చెందిన కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను రెచ్చగొట్టి ఆందోళనకు ఉసి గొల్పడంతో సమస్య మరింత తీవ్ర రూపమైంది. ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను ఇండ్లకు పంపారు. పురుగులు పట్టిన బియ్యం బస్తాలను మార్చి వాటి స్థానంలో కొత్తగా 42 క్వింటాళ్ల బియ్యం మధ్యాహ్న భోజనం కోసం అధికారులు సిద్ధం చేశారు.

రంగంలోకి అధికారులు..

మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యతగా వడ్డించేందుకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం సివిల్ సప్లయ్ డీఎం దేవదానం, ఎస్సీ సోషల్ వెల్ఫేర్ అధికారి ఉమా పతి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నీలిమ, మిడ్డేమీల్స్ అధికారి యాదయ్యశెట్టి, ఇన్‌చార్జి తాసీల్దార్ సురేశ్ అన్నం, పాల కూర పప్పుతో వంటలు వండించి మధ్యా హ్నం వేళ అధికారులే స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. వంట పాత్రలను సైతం కొత్తగా సమకూర్చారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మధ్యాహ్నం వేళ పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆదేశించారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. కాగా, పలువురు విద్యార్థులు ఎమ్మెల్యేను చుట్టుముట్టి అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు పుడ్ సరిగ్గా అందించడం లేదని, ఇందులో పాఠశాల ఉపాధ్యాయుల ప్రమేయం లేదని కంటనీరు పెట్టుకున్నారు. ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తి వేయాలని వేడుకున్నారు. ప్రభుత్వ వైఫల్యంతోనే మధ్యాహ్న భోజనం వికటించి తమ పిల్లలు అస్వస్థతకు గురైనట్లు జరిగిన ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణ, మక్తల్, ఊట్కూర్ మండల కేంద్రాల్లో తహస్ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. మధ్యాహ్న భోజనం బాధ్యతలను ఉపాధ్యాయులకు తప్పించి, ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

మాగనూరులో పురుగులున్న బియ్యాన్ని తరలిస్తున్న సిబ్బంది, విద్యార్థులకు వంటలు వండిస్తున్న అధికారులు

ఇంటి భోజనం

- మాగనూరు ఉన్నత పాఠశాలలో పురుగుల అన్నంతో ఆందోళన
- విద్యార్థులకు లంచ్ బాక్స్‌లు పంపిస్తున్న తల్లిదండ్రులు

మక్తల్, నవంబర్ 22 : మాగనూరు జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం వికటించి 15 మంది విద్యార్థులు మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం పాఠశాలకు వచ్చిన పలువురు విద్యార్థులు పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కాకుండా తమ ఇంటి నుంచి తెచ్చుకొన్న అన్నాన్ని భుజించారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' వారిని పలుకరించగా రెండు రోజులుగా పాఠశాలలో వండిన అన్నంలో పురుగుల రావడంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అందుకే ఇంటి నుంచి మధ్యాహ్న భోజనం తెచ్చుకొని తింటున్నామని వివరించారు.

మాగనూరు జెడ్పీహెచ్ఎస